# బంగారుబాట

# సాహిత్యవేత్తలు

**డా॥ బి.వి. పట్టాభిరామ్** Ph.D.

ఎమెస్కో

సాహిత్యవేత్తలు


**డా॥బి.వి. పట్టాభిరామ్** Ph.D
ప్రశాంతి కౌన్సిలింగ్ & HRD సెంటర్,
E1 సామ్రాట్ కాంప్లెక్సు, సెక్రటేరియట్ రోడ్,
హైదరాబాదు – 500 004,
Phones: 040-2339 6090/2323 3232
e-mail: bvpattabhiram@hotmail.com
www.pattabhiram.com



ప్రథమ ముద్రణ
నవంబర్, 2002

మూల్యము : రూ. **35-00**

ముద్రణ:
వాసు ఆఫ్‌సెట్ ప్రింటర్స్
విజయవాడ - 3

కూర్పు :
పల్లవి గ్రాఫిక్స్
కాకినాడ, ఫోన్: 0884-2361158

ప్రచురణ
**ఎమెస్కో బుక్స్**
1-2-7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ
హైదరాబాద్ – 500 029, తెలంగాణ
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028
www.emescobooks.com
e-mail: emescobooks@yahoo.com

# నామాట

ఏ మహనీయుడి చరిత్ర చదివినా, వారి బాల్యంలో ఇంట్లో పెద్దలు కథలు చెప్పేవారనీ, మానవతా విలువలు బోధించేవారనీ, మహాత్ముల చరిత్రలు చెప్పి, ప్రేరణ కల్గించేవారనీ ఉంటుంది. ఇప్పుడు కాలం మారింది. కథలు చెప్పేవారు కంచికి చేరారు. తల్లిదండ్రులిద్దరు ఉద్యోగాలు, వ్యాపారాలు లేదా ఇతర వ్యవహారాల్లో పడిపోయారు. సమష్టి కుటుంబాలు సన్నబడిపోయాయి. మరి నేటి బాల బాలికలకు కథలు చెప్పేదెవరు అంటే 'టెలివిజన్' అనే సమాధానం వస్తుంది. మనముందు తరానికి సంబంధించిన మహనీయుల గురించి, వారు అనుసరించిన బాటల గురించి చెప్పేదెవరు? పిల్లలకు అటువంటి వారి గురించి ఒకటిరెండు పాఠాలు పెట్టినా, మళ్ళీ మరొకరు వచ్చి ఆ పాఠాలు తీసేయడం జరుగుతుంది. అందుకే నేటి బాలబాలికలకు ఇటువంటి పుస్తకాల అవసరం ఉందనిపించి ఈ రచనలు చేసాను. వీటికి ప్రేరణ కల్గించినవారిద్దరు; మా నాన్నగారు భావరాజు సత్యన్నారాయణగారు. ఆయన చార్టర్డు ఇంజనీరుగా ఉండేవారు. 93 ఏళ్ళు జీవించారు. రెండవవ్యక్తి ప్రముఖ పాత్రికేయులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావు గారు. ఆయన ఆంధ్రప్రభ వార పత్రికలో ఈ వ్యాసాలు రాయించారు. దాదాపు మూడేళ్ళపాటు 'బాలలకు బంగారుబాట' శీర్షికతో వీటిల్లో కొన్ని వ్యాసాలు ప్రచురించారు. వారికి, పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు.

ఆంధ్రప్రభలో ఈ జీవితగాథలు ప్రచురితమవుతున్న సమయంలోనే వేలాది పాఠకులు రాసిన లేఖలు నాలో ఎంతో ప్రేరణ కల్గించాయి. కొన్ని జిల్లాల్లో హెడ్మాస్టర్లు పిల్లలచేత పాఠశాల అసెంబ్లీలో ప్రతి సోమవారం చదివిస్తున్నట్లు. శనివారం దానికి సంబంధించిన మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపినపుడు నాకెంతో ఆనందం కల్గింది. అలాగే కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమ తెలుగు పాఠాల్లో 7,9వ తరగతుల్లో నా వ్యాసాలు ప్రచురించినపుడు నాకు పరమానందం కలిగింది.

ఈ సీరిస్‌లో ప్రస్తుతం ఆరు పుస్తకాలు మీకోసం సిద్ధంగా ఉన్నాయి. అవి 1.స్ఫూర్తి ప్రదాతలు, 2. జాతిరత్నాలు, 3. కళాకారులు, 4. సంఘసేవకులు, 5. సాహిత్యవేత్తలు, 6. శాస్త్రవేత్తలు. ఇవి పిల్లలకే కాక పెద్దలకు కూడా స్ఫూర్తి కలిగిస్తాయన్న విశ్వాసం నాకుంది. అందుకే ఇవి చదవండి, చదివించండి. బాలబాలికలకు బహుమతిగా అందించండి. వారిలో ప్రేరణ కలిగించండి.

ఈ పుస్తకంలో చక్కని చిత్రాలు గీసిన మా అన్నయ్య శ్రీ బి.వి.సత్యమూర్తికి, ప్రముఖుల చరిత్ర పుస్తకాలు సంపాదించిపెట్టిన హితులు ఉన్నారు వారందరికీ నమస్కృతులు.

## ఇందులో...


1. కొమర్రాజు లక్ష్మణరావు . . . . . . . . . . . . 5
2. శ్రీకృష్ణదేవరాయలు . . . . . . . . . . . . . 8
3. డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ . . . . . . . 11
4. జొనాథన్ స్విఫ్ట్ . . . . . . . . . . . . . . 14
5. శరత్ చంద్ర చటోపాధ్యాయ . . . . . . . . . 17
6. దేవులపల్లి కృష్ణశాస్త్రి . . . . . . . . . . . 21
7. సురవరం ప్రతాపరెడ్డి . . . . . . . . . . . 25
8. పానుగంటి లక్ష్మీనరసింహారావు . . . . . . . 29
9. మహమ్మద్ ఇఖ్బాల్ . . . . . . . . . . . . 32
10. గిడుగు వెంకట సీతాపతి . . . . . . . . . . 36
11. భమిడిపాటి కామేశ్వరరావు . . . . . . . . . 39
12. కె.ఎమ్.మున్షీ . . . . . . . . . . . . . . 42
13. డా॥ కట్టమంచి రామలింగారెడ్డి . . . . . . . 46
14. మార్క్‌ట్వైన్ . . . . . . . . . . . . . . 50
15. షేక్స్‌పియర్ . . . . . . . . . . . . . . 53
16. చార్లెస్ డికెన్స్ . . . . . . . . . . . . . 56
17. బెర్నార్డ్ షా . . . . . . . . . . . . . . 59
18. రవీంద్రనాథ టాగూరు . . . . . . . . . . . 63
19. మున్షీ ప్రేమ్‌చంద్ . . . . . . . . . . . . 66
20. బంకించంద్ర ఛటర్జీ . . . . . . . . . . . 70
21. గురజాడ వేంకట అప్పారావు . . . . . . . . 73
22. టాల్‌స్టాయి . . . . . . . . . . . . . . . 76
23. శంకరంబాడి సుందరచారి . . . . . . . . . 79
24. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ . . . . . . . . . . . 82
25. శ్రీశ్రీ . . . . . . . . . . . . . . . . . . 85

# విజ్ఞాన సర్వస్వం



## కొమర్రాజు లక్ష్మణరావు

**(1876-1923)**

**లక్ష్మణరావు కృష్ణాజిల్లాలో జన్మించి, కారణాంతరాలవల్ల మహారాష్ట్రంలో చాలాకాలం వుండి మరాఠీ భాషలో కథలు, కవితలు రచించి మహారాష్ట్రులకు అభిమాన రచయిత అయ్యేరు. ఆంధ్రరాష్ట్రానికి తిరిగి వచ్చి 'శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం' ఆ తరువాత 'విజ్ఞాన చంద్రికా మండలి' అనే సంస్థలు స్థాపించి తెలుగు సాహిత్య రంగంలో సంచలనం సృష్టించిన సాహితీవేత్త.**

తెలుగు వాడిగా పుట్టి, మహారాష్ట్రలో పెరిగి పెద్దవాడై, అక్కడి వేషభాషలను, సాహితీ సంస్కృతులను అవగాహన చేసుకుని, వారిలో ఒకడిగా కలిసిపోయి కూడా, తన మాతృభాషను మరవక, తెలుగులో కూడా పాండిత్యం సంపాదించి, అనేక గ్రంథాలు మనవాళ్ళకు అందచేసిన మహనీయుడి గురించి మనం ఇప్పుడు తెలుసు కుంటున్నాము. ఒకప్పుడు తెలుగువారు ప్రాచీన భారత చరిత్ర తెలుసుకోవాలంటే తగిన గ్రంథాలు లేవు. ఆంగ్ల భాషలో, హిందీ భాషలో ఉండేవి. అది గ్రహించి, ఆ మహావ్యక్తి ప్రాచీన భారత చరిత్రను తెలుగు భాషలో గ్రంథస్థం చేశాడు. ఒక పెద్ద సంస్థ చేపట్టవలసిన ఒక బృహత్కార్యానికి ఒక వ్యక్తి పూనుకుని ఆ పని చేశాడు. తెలుగుదేశంలో లేకపోయినా, తెలుగు భాషను మరిచిపోలేదు. ఇక్కడ ఉన్న తెలుగు వారికన్నా ఎక్కువ కృషి చేశాడు. అలాగని తను పెరిగిన వాతావరణాన్ని విస్మరించలేదు. మరాఠీలో అనేక కథలు, కవితలు, చారిత్రక గ్రంథాలు రచించి మహారాష్ట్రులకు కూడా అభిమాన రచయిత అయ్యాడు.

కొమర్రాజు లక్ష్మణరావు 1876 మే 18న ఇప్పటి కృష్ణాజిల్లాలోని నందిగామ తాలూకాలోని పెనుగంచి ప్రోలు అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి శ్రీ వెంకటప్పయ్య తల్లి గంగమ్మ ఆ గ్రామంలో ఎంతో ప్రతిష్ఠ కలవారు. తండ్రి తన కుమారుడిని కలెక్టరు చెయ్యాలని అనుకునేవాడు. అందరితో "మా అబ్బాయి కలెక్టరు అవుతాడు" అని అంటూండేవాడు. అయితే దురదృష్టవశాత్తూ లక్ష్మణరావుకు మూడు సంవత్సరాలు



నిండకముందే తండ్రి మరణించాడు. తల్లితో కలిసి లక్ష్మణరావు నాగపూరులో ఉన్న మేనమామ ఇంటికి వెళ్ళారు. ఆనాటినుంచి కళాశాల చదువు పూర్తయ్యేవరకు అక్కడే ఉన్నాడు. బాల్యం, యౌవనం అక్కడే గడిచాయి.

మరాఠీ భాషలోనే చదువుకున్న లక్ష్మణరావు మరాఠీతో పాటు హిందీ, ఇంగ్లీషు, సంస్కృత భాషల్లో కూడా పాండిత్యం సంపాదించాడు. ఇంటి దగ్గర విరామ సమయాల్లో తెలుగు నేర్చుకున్నాడు. తెలుగు పత్రికల్లోని చక్కని కవితలను, కథలను మరాఠీ భాషలోకి అనువదించి అక్కడి పత్రికలకు పంపేవాడు. 'కేసరి' 'మహారాష్ట్ర' అనే పత్రికలలో అవి అనేకం ముద్రితమయ్యాయి. అవే కాకుండా లక్ష్మణరావు స్వయంగా అనేక కథలు, కవితలు కూడా రాశాడు. మహారాష్ట్రీయుల సంస్కృతి వారి అభిమానం, ఆచార వ్యవహారాల గురించి రాసిన కవితలు స్థానికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అవి చదివిన వారెవ్వరూ రచయితను తెలుగువాడని అనుకోలేదు.

"వాస్తవానికి తెలుగువారిలో అనాదిగా అనేక అద్భుత కార్యాలు చేసినవారు, రచనలు చేసినవారు, సమాజంలో సంస్కరణలు చేసినవారు ఉన్నారు. బ్రిటీషు సామ్రాజ్యాన్ని ఎదిరించిన తెలుగువారు ఎందరో ఉన్నారు. అయితే వారి గురించి ఇతర రాష్ట్ర ప్రజలకు తెలిసింది చాలా తక్కువ. అందుచేతనే జాతీయ స్థాయిలో తెలుగువారి పేరు తక్కువగా వినిపిస్తుంది. ఇతర రాష్ట్రాలవారితో పోల్చితే తెలుగు వారిలో శౌర్యం ఒక పాలు ఎక్కువే కానీ వారు ప్రచారం కన్నా ప్రతిభకే విలువనివ్వటంవలన వెనుకబడిపోయారు. మన చరిత్రకారులు కూడా ఇతరుల గురించి "రాయటమే తప్ప మన వారి గొప్పతనాన్ని చరిత్ర కెక్కించలేకపోయారు" అని భావించిన లక్ష్మణరావు, తెలుగు మహనీయుల గురించి మరాఠీ పత్రికలలో రాసేవాడు. అదే విధంగా మహారాష్ట్రలోని ప్రముఖులైన శివాజీ వంటి వారి గురించి మన పత్రికల్లో రాసేవాడు.

1900వ సంవత్సరంలో బి.ఏ. పాసై, కలకత్తా వెళ్ళి అక్కడ ఎం.ఏ. చదివాడు. కలకత్తా విశ్వవిద్యాలయంలో ఉండగా బెంగాలీ సాహిత్యం గురించి అధ్యయనం చేశాడు. అక్కడ చదువుకున్న వారి సంఖ్య ఎక్కువ. వారికి ప్రపంచ జ్ఞానం కూడా ఎక్కువే. దానికి కారణం, ప్రపంచ విషయాల గురించి, భారతతదేశ చరిత్ర గురించి, బెంగాలీలో అనేక గ్రంథాలున్నాయి. మార్కెట్‌లో విడుదలైన ఒక కొత్త ఇంగ్లీషు గ్రంథానికి అనువాదం, మూడు నెలల్లోగా బెంగాలీలో వచ్చేది. అక్కడి రచయితలకు, గ్రంథ కర్తలకు తమ వారిని త్వరగా విజ్ఞానవంతుల్ని చెయ్యాలనే తపన విపరీతంగా ఉండేది. ఆ విషయం లక్ష్మణరావుని ఎంతగానో ఆకర్షించింది. తెలుగు భాషలో ప్రపంచ చరిత్ర గురించి కానీ, భారతదేశ చరిత్ర గురించి కానీ తగినన్ని పుస్తకాలు లేవు. అన్నీ ఇంగ్లీషులోనే ఉన్నాయి. "తెలుగువారు